



గురువులు

జీవిత చరిత్ర

శ్రీ రంగావధూతల వారి దివ్య జీవితము




సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరవిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050019127

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓమ్.

మద్గురు దేవతాయైనమః

శ్రీరంగావధూతలవారి

దివ్యజీవితము, జ్ఞానబోధ.

(మోక్షదాయకము.)

ఇది

బెజవాడ పురనివాసిని యగు

శ్రీ జ్ఞానమాంబచే

రచియింపఁబడి

శ్రీ భైరవముద్రాక్షరశాలలో,

ముద్రింపించి ప్రకటింపఁబడియె.

మొదటి కూర్పు 1000 కాపీలు

మచిలీబందరు.

దీనివెల రు 0—4—0.

1909.



శ్రీ జ్ఞానమాంబ.

పీ ఠి క.

పరమపావనక్షేత్రంబన విలసిల్లు శ్రీబృందావనపురంబున నవత రించిన నిర్మలవిజ్ఞాన విశారదులును వేదాంత నిధులును ప్రకృతిద్వయ దోషరహితులునయగు శ్రీరంగావధూతలవారి జీవితంబును, వారు అప్పు డప్పుడు లోకోపకారార్థమై నిజసమాధి నిష్ఠను జాలించి, అజ్ఞానులై ప్రాపంచకవిషయకూపారంబున మగ్నులైయున్న జనులయెడం జాలిఁద లంచి యుపదేశించిన, బ్రహ్మజ్ఞాన బోధమునిందు పద్యరూపముగా, విజ్ఞానామృతగ్రంథకర్త్రియగు శ్రీజ్ఞానమాంబగారిచే విరచింపంబడి యె. సార్థకనామయగు నీసాధ్వీమణినిగురించి విజ్ఞానామృతగ్రంథపీఠికలో యించుకంత దెలియనగు. శ్రీరంగావధూతలవారు బ్రహ్మానందరసమగ్నులై కొంతపద్యరూపముననను, కొంతవాక్యరూపముననను, కొంతగీతికారూప మునను వుపదేశించిన వారి జ్ఞానబోధ శ్రోతలు వీనులవిందుగా వినుట కేగాని వ్రాసుకొన జాలినంత యవకాశమేమియు లేకుండెడి అనర్గళప్ర వాహ వాగ్ధోరణీ విరాజితంబయ్యుండె. అందుకొన్నియంశములుమా త్రమే గ్రంథకర్త్రికి శ్రీరంగావధూతలవారి ప్రియశిష్యులైన శ్రీసీతారా మావధూతలవారు బోధించిరి. వారిబోధయేయిట్లు పద్యరూపముగా వ్రాయనయ్యె. అందువలననే గ్రంథము అంతవిపులముగా నుండుటకు వీలులేదయ్యెను.

ఇంక కవితాప్రాశస్త్యమును గురించి చదువరులే విమర్శింపంద గినవారు. సాహిత్య, వ్యాకరణ, గ్రంథంబులం జదువకయే పరమేశ్వర కృపాపరిపాకముచే నెట్టులో, పద్యములల్లుటకు బడసిన యీ మెకవిత యందు దోషములుండినఁ యుండవచ్చును.

ఇట్టిదోషములు వ్యాకరణాదిగ్రంథములు చదువుకుని కవితకుం దొరకున్న విద్వత్కవీంద్రుల యందు కూడ ప్రమాదవశంబున నైనను కనుబడకపోవు. యేదియెట్లున్నను నేటికీ మాత్రము పద్యరూపకముగా మహానుభావులైన శ్రీరంగావధూతలవారు జనుల కుపదేశించిన జ్ఞాన బోధను వారిశిష్యుని శిష్యురాలు రచించి వారిశిష్యుల చిరకాల మనోరథమును యీడేర్చినందులకై యీమహనీయురాలికి మేముజేయు ప్రత్యుపకారము వందనములకంటె వేరొసంగజాలకున్నారము.

ఇట్లు,

అత్తూరి రామమోహనరాయ్,

శ్రీరంగావధూతభక్తజనసమాజముయొక్క సెక్రటరీ

గుంటూరు.

ఓం.

శ్రీ రంగావధూతలవారి

దివ్య జీవితము.

శ్రీ గీర్వాణపటుప్రభావిమలచారిత్రావ్యయానంద! యో
రాగాసూయవినాశ! దివ్యమహిమన్ రాణించుచున్నట్టి యో
త్రైగుణ్యాదిహారీ! సుదేవ! పరమాత్మా! నిష్క్రియా! పావనా!
వేగంబే నను బ్రోవవే సుజనసంవేద్యా! మహాత్మా గురో.

మ॥ ధరలో సాగరతీరమందు శుచియై ధారాళమై యొప్పుచున్
పుర మొక్కండలరున్ విశేషసుఖసంపూర్ణంబుగాఁ బ్రౌఢమై
చిరరూఢిన్ మచిలీపురంబనఁగఁ దాఁ జెన్నారుచున్ దుగ్ధసా
గరకన్యామణి వాసయోగ్యముగ శ్రీకళ్యాణ సంధాయియై. ౨

ఉ॥ వాశిరియైన భర్గమున వాసిగ నప్పురరాజ మిమ్మహిన్
శ్రీ వెలుఁగొందఁగన్ మిగులఁ జెన్నుగఁదాను మనోహరంబుగాఁ
పావనవిద్యచే జెలఁగు పండితజాలము చేతనెంతయో
గోవను వెల్గుచుం ఘనులు కోమల కీర్తి చెనున్న వాక్పతుల్.

చ॥ విమలులు దివ్యభక్తులు వివేకసుభూషణు లైనపావనుల్
కోమరుచెలంగఁ జేయుచును గుర్వ్యగ భాసిలుచుండ దివ్యమై
న మహిని వెల్గుచున్నసుజనంబులు ధార్మికులున్ మహాత్ములున్
సమధిక కీర్తిచే వెలయు సంస్కృతమై యలరారుచున్ మహిన్. ౩

శా॥ ఆపీఠం బ్రథితంబుఁ జెంది మహి నత్యంతంబు సత్కీర్తిచేఁ
శ్రావంబై విలసిల్లుచున్ గలదు గోత్రింబొందు పీకాశమై

శ్రీవామమ్మున వెల్గు చన్నిటను దా శ్రేష్ఠంబుగా సంపదన్
దావారాశికిఁ దుల్యమై ధరణిలోఁ దాలారి నామంబునన్. ౫

శా॥ ఆవంశంబున నుద్భవించిన ఘనుండా సుబ్బయార్యుండు దా
లావణ్యాంబగు కీర్తిచేఁ గలఁ డిలన్ లాలిత్యమాపుణ్యుఁడై
శేవం బొల్చుచు నాసుధీరుసతి దా శీవిన్ బ్రకాశించెడిన్
యావిస్ఫారసుకీర్తివంతులకు దివ్యాత్ముండు ధాత్రీస్థలిన్. ౬

ఆ॥ వె॥ ఉద్భవంబునొందె నద్భుతచరితుండు
పరమపావనుండు భవ్యమూర్తి
భవభయహరుఁడైన వరగుణుఁ
తిమిరదీప విమలతేజుఁ డవని. ౭

క॥ పదునెన్మిదివందలయొ, న్బదియువయబ్దంబున జయవారంబందున్
పదునొకటవ దినమందు, న్వాదితంబైయలరురోహిణీధిష్ణ్యమునన్.

ఆ॥ వె॥ అందు జూన్నెలందు నవతరించెనవని
విమల సచ్చరితుఁడు తమమనియెడు
నంధకారమడప నర్కుండు ధరలోన
దివ్యమూర్తి జగదతీతుఁ డరయ. ౯

క॥ రంగయను నామంబున,
శృంగారం బలర వెలసె క్షేమకరుండున్
సంగవిమోచనుఁ డమలుఁడు
మంగళదాయకుఁడు జ్ఞానమణియిమ్మహిలో. ౧౦

ఆ॥ వె॥ జనన మాదిగాను దినదినవర్ధనుం
డగుచునుండ ధరణి నాచిఱుతకుఁ
దనువులోనె వేద్ధ జనకంబుగా భక్తి
వృద్ధిఁజెందుచుండె విరివిగాను. ౧౧

ఉ॥ సత్య మహింస ధర్మమును శాంతియు దాంతియు నేమలేమియున్
ముత్యమువంటి దివ్యమతి ముష్ఠ గచేష్టల శూన్యచిత్తుఁడున్
అత్యధికంపుభక్తియును నవ్యయమౌ సుగుణ ప్రవర్తనల్
నిత్యముగాఁ బ్రసిద్ధిగనె నిర్మల బాల్యము నందె వీరికిఁ. ౧౨

క॥ పూవు వికసించు తోడనె, తావియు ప్రసరించు నావిధంబుగనే యీ
పావనుని జన్మతోడనె, భావుకమగు నట్టిజ్ఞానభక్తులు గలిగెన్. ౧౩

క॥ ఎనిమిది యేడులప్రాయము
ననునుండఁగ నతనివారు నయముగ ధరణిన్
మనమలరఁ జదువుకొఱకై
పనిగొనిబడికీసుహితుని పంపఁగనతఁడున్. ౧౪

ఆ॥ వె॥ చదువఁ బంపిన మొదలధిక శ్రద్ధగలిగి
పాఠశాల కేగి ప్రతిదినమున
భవ్యబుద్ధి గల్గి బాగుమీఱంగను
విద్య నేర్చుచుండె విమలుఁ డితను. ౧౫

వ॥ ఇట్లుండ. ౧౬

చ॥ చదువఁగ నేగి యీఘనుఁడు సాయమునందున నింటి కేగి తా
నధికసుభక్తిచే భగవదర్చనఁ జేయుచు తోడి బాలురన్
ముదముగఁ దోడి తెచ్చి మది పుష్కలమైనటువంటి శ్రద్ధతో
పదునగు భక్తిచే భజన బాగుగ నిమ్మినిఁ జేయుచుండెడిన్. ౧౭

వ॥ మఱియు. ౧౮

చ॥ బహువిధమైన భక్తి నిలపావనుఁ డామహితుండు కొన్ని వి
గ్రహముల నుంచి యచ్చటను రమ్యముగల్గ నలంకరించుచున్
మహము మనంబునం దలల మార్గి నెసంగుచుఁ బొంగి పొర్లఁగా
ను హరువు నుద్భవించఁగను నూల్గొను భక్తినిఁ జేయుఁబూజఁ న్.

మ॥ యెసఁగె వెల్గెడు భక్తిచే దినదినం బీరీతి సావాసులౌ
పసివాండ్రన్ జతఁజేసికొంచు భజనల్ బాగొప్పఁగావించు శ్రీ
పౌసగంగా నలరారుచున్ మహితుఁడౌ పుణ్యాత్ముఁడా ధీవరుం
డసమానంబగు చర్యలన్ బొనరుచుం వ్యాపించువిఖ్యాతుఁడై. ౧౦

ఉ॥ వారొకవేళ రామనిన వారక వారల యిండ్ల కెన్నియో
సారులు పోయి రండనుచు సంస్థవ మొప్పగ బాలకుండు నా
పేరిమి తోడ యర్భకుల పిల్చుకవచ్చి యొనర్చుపూజలన్
వారము వారమున్ విడక వాసిగ మిక్కిలి భక్తి శ్రద్ధలన్. ౧౧

ఆ॥ వె॥ ఆటపాటలందు నతనితోడర్భకు
లుండ నామహాత్ముఁ డుర్వియందు
భక్తిశ్రద్ధ భవవిరక్తితో గూడుక
నలరు నదియు గాక నతని వాగు. ౧౨

ఉ॥ స్కూలుకు జీతమివ్వమని సొమ్మును యీతనికిచ్చి పంపనా
ధీలలితుండు వీధులను దీనులు గోచరమైన తోడనే
బాళిని వారికాధనము పంచి యొసంగియు వేగతాను వి
ద్యాలయమందు నిల్వకయె దండి విరాగముతో చరించెడిన్. ౧౩

వ॥ పదంపడి. ౧౪

క॥ జనని మొదలైనవారీ, తనినంగడినుండి వస్తుతతులను తెమ్మం
చనుడబ్బునివ్వనదియును, తనకడనున్నంబరములుధర్మముసేయున్.

ఉ॥ ఇంతటి యీవిబాల్యమున నీధరలో నను యేరికుండనా
యెంతటి నిర్మలాత్ములకొ! యిట్టిసుబుద్ధి లభించుగాని వే
రెంతటి వారికైనను మహిన్ ధనమున్ విడ నిచ్చగల్గునే?
వింతను గల్గఁజేసెడిని వీరిసుచర్యల నెంచి జూచినన్ ౧౫

ఉ॥ ఓరి యటంచుఁ బిల్వఁదగియుండెడివారినిఁ గూడ యయ్యయం
చారసి బిల్చు నెంతొ వినయంబుగ నీవిమలుండు గాని దా
నేరికినేని కష్టముగ నే పనియున్ పొనరించఁడాయె నీ
సూరిజనాఢ్యుఁడై ఘనుఁడు శోభితదివ్యగుణుండు నమ్రుఁడై. ౨౮

వ॥ అనంతరము. ౨౯

చ॥ బడి కొక పూట నేగి పగ వాసరమందున వెళ్ళకెప్పుడున్
జడుని విధంబుగా తిరుగు సౌమ్యము తోడను నామహాత్ముఁడుం
చడు తన చిత్త మైహికపు సారవిహీనపు గోలలందు నె
ప్పుడు పరమాత్మయందు మదిఁ బొందుగ నుంచును గానినిష్ఠతోన్

ఉ॥ ఈలలి కొంత కాల మటు యింపుగ విద్యలు నేర్చుచుండనా
బాలున కంతకంతకును భావమునందు వివేకవృద్ధిగా
నేలను నస్థిరంబగు యీ యిహవిద్యలటంచు కొండలం
బోలు విరక్తితో బడికిఁ బోవుట మాని యనంతరం బిలన్. 30

చ॥ అచటచటన్ వసించెడు మహాత్ముల నొద్దకు శ్రద్ధతోడ నే
గుచు నలనారితో పరముఁ గూర్చి ప్రసంగముఁ జేయుచున్ మహా
శుచిమతియై చెలంగుచును చోద్యము గల్గగ నిర్ధరిత్రి పూ
జ్యచరితుఁ డాతఁడుండు నిటు సద్గుణభూషణుఁడై వెలుంగుచున్.

మ॥ క్షమ శాంతాది గుణంబులన్ మణుల వాసస్థానమై యొప్పుచున్
విమలుండై విలసిల్లుచున్ విదితమౌ ఫీకస్ మహాత్ముండు దా
రమణంబైన సుబుద్ధిచే మెలఁగుచున్ రాణించుచున్ ధాత్రి శు
ష్మమునై నట్టి వివేక పూర్ణమతియై మాయాంధ కారార్కుఁడై.

సీ॥ పావనుఁ డీతడు బాల్యంబునందు నే
దేవతార్చనలను తేటగాను
గావించు ధరణిలోఁ గల స్త్రీలనందఱి
తల్లులరీతిగాఁ దలచియుండు

సర్వభూతములందు సమమైనదయగల్గి
సుజ్ఞానరత్నమై సొంపుమీఱ
వర్తించుచుండుఁ దాఁబాగుగా
నిమ్మహావర్ణనీయుఁడు లోకపావనుండు,
తే॥ గీ॥ విదిత చారిత్రుఁడైన యీ పరిథితగుణుఁడు
ప్రకృతి సంబంధములు లేని భవ్యమూర్తి,
కామక్రోధాదిగుణము లీ ఘనుని యందు
నెంచి చూచినఁ గాన్పించ వించుకేని. 33

ఉ॥ ఈగతి నుండ వీరు వసియించెదునింటికి కొంత దవ్వులో
ధీగరిమన్ వెలుంగుచును దివ్య గుణంబుల తోడఁగూడుచున్
బాగుగ నొక్క భవ్య సతి వర్తిలు చుండెను ధారుణీస్థలిన్
ఆ గరితన్ మహాత్మ యని యారసి చెప్పఁగ శక్యమే ధరన్. 38

క॥ చందమ్మను నభిధానము
సంధాత్రిని విదితమైన నయగుణములతో
పొందుగ వెలిగెడి యాసతి
సుందరగుణములను జూడ చోద్యము గల్గున్. 39

సీ॥ ధర జనులకు సహోదరివిధంబుగ తాను
వర్తించుచుండు నావర్ణనీయ
సురగణోద్భవమైన తరుణి యీ ధరణిలో
శాంతమూర్తియై జమా సచ్చరితకు
పైఁబడి కొట్టినా పలుమాఱు తిట్టినా
కోపంబు నొంద దా పాపరహిత
సద్గుణరాశియా సంతతోల్లాసిని
సజ్జనమిత్రయా సరసిజాక్షి,

తే॥ గీ॥ పరమ పావని ధీమతి భవ్యచరిత
నిర్మలస్థితిఁగల్గిన నిశ్చలాత్మ
చాలభక్తిని వెలయునాఁ జందమాంబ
మహిమ వర్ణింప శక్యమే? మానవులకు. 36

మ॥ ఒక వేళన్ పదవిం జరించు నెడ నీయోషిత్తు కన్నెత్తి చూ
డక యే పోవును భవ్యమైన మదితో టూటోటు లేనట్టి యా
ప్రకటంబౌ సుచరిత్ర దివ్యసతి ధీ భాసిల్లఁగా నిమ్మహిన్
అకలంక స్థితి గల్గువారి కవి యత్యంతంబు మిత్రుల్ గదా! 37

ఆ॥ వె॥ పంచ వత్సరముల ప్రాయము నందె యీ
భవ్యగుణవతి కిలఁబరమమైన
భక్తియుద్భవించెఁ బసితనమందు నే
యెవరికబ్బు? నిట్టిపరివిమల మది. 38

మత్తకో॥ బొమ్మరిండ్లను గట్టి బాలికపొందుగా నొకబొమ్మ నం
దమ్ముగా నట నిల్పియున్ మది తన్కుచున్నటువంటి మో
దమ్ముతోఁ గుత తోడి బాలల దాను బిల్చుకవచ్చి నే
మమ్ముగల్గి పొనర్చుపూజలు మంగళంబు చెలంగఁగన్. 39

చ॥ ఋతము సహింసయున్ దయయు రోషము లేనటువంటి మానసం
బతులిత భక్తిశ్రద్ధలును హార్దముతోఁ దుత నీమెయందునన్
సతతము వెల్గెడిన్ మణులు జాంబవమందున తాచివేయ నే
గతి విలసిల్లునో యటులు కాంతిని దేరుచు ధారుణీస్థలిన్. 40

ఉ॥ వాదము భేద మీమెయెడ వావిరిగా ను బరీక్షజేసినన్
లేద రవంతయైన మదిలేబర మే యెవరేని దిట్టినన్
మోదముఁ జెందుగా నిలను మోడిని జెందదొ కించుకేనియున్
సాధుజనాగ్రగణ్య యగు సాధ్వి మహాసతి ధాత్రిలోపలన్. 41

మ॥ ఘనమౌ సద్గుణ ఖానియై మెలఁగ నా కాంతాలలామ పవిత్ర
ర్తనలన్ గాంచిమహాత్మయంచు తనలోఁదా రంగయార్యుండు యెం
చినయంబా గుణవార్థి యా విమలియే శ్రీమద్గురుశ్రేష్ఠమం
చును నీధీమతి యందుభక్తిగలుగన్ స్తుత్యుండు బాగొప్పగా. ౪౨

క॥ గురుభావ మీమెయందువ
బరువడి మానసమునందుఁ బాదుకొలిపి యా
తరుణీమణి కడకుంజని
పరమార్థ విచారణంబు బాగుగ సేయున్. ౪౩

మ॥ జననీ పుత్రుల మాడ్కి నీమహితునిన్ చందమ్ము యత్యంత సే
మను జూచున్ మది వీరు నామె నిలలో మాంగల్యమౌభక్తి సే
యును నైర్మల్యమనంబుతోడ నెపు డీయుర్వీస్థలిన్ పుణ్య వా
రినిధుల్ మాడ్కి వెలుంగునీఘనుల వర్ణింపన్ మహిన్శక్యమే. ౪౪

మత్తకో॥ ఇహామహాత్ములతోడ నెప్పుడు యింపుగాను చరించుచున్
మహిళయైనటువంటియీమెను మాన్యుఁడున్ గురు భాతిగా
సహజమందున నెట్టులెంచెను సాధువర్యుల నీతఁడి
మ్మహిని జూడడ వారలన్ గురుమాడ్కి నేల తలంచడో. ౪౫

ఆ॥ వె॥ యేమికారణంబొ యీమహాత్ముఁడెపుడు
సాధుజనులతోడ సంచరించి
వారిలోనొకరిని భావింపకయె గురు
కరణి నీమె నెంచగాజగతిని. ౪౬

వ॥ అనినెడ, ౪౭

ఉ॥ ఈ వనితాలలామ ధర నీతఁడు జూచినవారికంటె బల్
చేవను బొల్చుచున్నవగు శ్రీగుణభూషణియై చెలంగెడిన్

గావున నీమె నిమ్మహినిఁ గ్రన్నన సద్గురు వంచు నీతఁడున్
భావము నుంచె నంచు మదిఁ బాగుగ నెల్లరు నెంచఁగాఁ దగున్.

కం॥ ఈనాతియు నీమహితుని
మానిత మగునట్టిజ్ఞానమహిమన్ గనియున్
యీనయగుణసంపన్నుని
తానును సద్గురుఁ డటంచుఁ దగ భావించెన్. ౪౯

ఉ॥ ఆవిధి నుండ నీఘనుని నారసి యీతని వీతరాగమీ
ధీవరుతల్లిదండ్రు లిలఁ దేటగు వీరి విరాగచేష్ట దా
మే విధినైనఁ బాపుటకు నెంచిన వారలరై వివాహమున్
పావనుఁడైన యీతనికిఁ బాళినిఁ జేయఁగ నూహఁ జేసియున్. ౫౦

కం॥ వైవాహిక మొనరింపం
గా వారు ప్రయత్నములను గావించుచు నీ
పావనుని తోడఁ జెప్పఁగ
నీవిమలాత్ముండు వారి కిట్లనిపలికెన్. ౫౧

ఉ॥ నాకు వివాహమే వలదు నైర్మలమానసుతోడ నుందు నీ
లోకమునందు నిప్పుడును లోగడయందున నెంతమంది పా
ణౌకృతిఁ జేసి కోరి మరినచ్చునుఁ బొందరె సౌఖ్యమున్న దే
జోకను వీటి నారయుచుఁ జొత్తునె బాముల కూపమందునన్. ౫౨

వ॥ నావుడు. ౫౩

శా॥ ఆవాక్యమ్ముల నాలకించియును వారం తంత యోజించియున్
ప్రావిణ్యంబున నెట్టులే నితనికిన్ పాణౌకృతిం జేయఁగా
భావం బందున నెంచి కొండఱి కడన్ బా గొప్పఁగా వీరికిన్
దేవం బొల్చెడు బోధనంబు లిలలోఁ జెప్పింపఁగా నంతటన్. ౫౪

ఆ॥ యెన్ని చెప్పిన వినకున్న సీవిమలుని
బుద్ధి మదిని గాంచి బోధ జేయు
వార లిట్టు లనిరి వసుధలో సీతఁడు
పరమపావనుండు విరివిగాను. ౫౫

చ॥ అగుటను సీమహామహుని కట్టివివాహాప్రటిచ్చ లే దిలన్
సుగుణఖని ప్రితీతమగు శుభ్రచరిత్రుఁడు గాన సీతనిన్
తగ విడుఁడేమి సేయక యె ధాత్రి నటంచు వచింపఁగాను నీ
జగతిని వారి నేమనక శాంతిని నుండిరి తల్లిదండ్రిలున్. ౫౬

ఉ॥ పండి తనంత రాలి పడుపండును యెత్తి కుజంబు మీఁద నీ
ఫుండు మటంచుఁ బెట్టి నను నుంపునె యివ్విధి నే తమంతటన్
దండుగ నైహికంబు లెడతావరమైన విరాగులౌ మహా
పండితవర్యు లొప్పుదురె? బాములకూపమునందునన్ బడన్. ౫౭

సీ॥ ఈ రీతినాధీరుఁ డిహబంధములు త్రెంచి
వైరాగ్యవంతుఁడై వసుధలోన
ఘనమైనసద్గుణఖనియై వెలుంగుచు
నలఘుడై ధరణిఁ దా నలరుచుండి
పరమార్థబుద్ధియున్ ప్రబలంబుగాఁ దిన
దినమున వృద్ధినిఁ గనుచునుండ
జ్ఞానధనము నొంద మానుగానూహించి
మాటలాడుట మాని మౌనయోగ,

తే॥ గీ॥ ముసు వహించియు సుజ్ఞాన మనెడు పదవి
కొఱకుఁ దాను ప్రయత్నముల్ విరివిగా నొ
నర్చుచుండియు ధాత్రిలో నయముగాను
మరితనాశనుఁడైన యీ వరహితుండు. ౫౮

పంచచామరము.

పరోపకారబుద్ధితోడఁ బాగు మీఱ నీతఁడున్
సరాళ మొప్పగాను తాను చక్కఁగాను గన్నయా
విరాజితంబునా ప్రిమన్ సవిస్తరంబుగాఁగ నీ
ధరిత్రియందు బోధఁ జేయు దా మనుష్యపాళికిన్. ౫౯

ఉ॥ మౌనము దాల్చి యేగతిని మాటల నాడె నటంచు నందు కే
మో నయ మొప్ప దానికిని ముందుగనే యిట తేట పర్చెదన్
మౌన మటన్న శుద్ధమగు మౌనముగా దది యెట్టిదన్న నీ
ధీనిధి యక్కరై నెడల తేకువ తోడుతఁ బల్కుచుండెడిన్. ౬౦

వ॥ కావున. ౬౧

కం॥ అవసర మీమహనీయున
కనవిజనావళికి నెల్ల నమల సుబోధన్
డలిపి యొనర్పఁగ ధాత్రిని
నవుటను నల వారికొరకు నాతఁడు బల్కున్. ౬౨

తే॥ గీ॥ అంతియేగాని యీధీరుఁ డవనిఁయందు
శుద్ధమైనట్టిమౌనంబు సొంపుమీఱఁ
బూనలేఁదెన్న డగుటచే జ్ఞానబోధఁ
జేసె నంచును నిచ్చోటఁ జెప్పవలసె. ౬౩

వ॥ అదియునుంగాక. ౬౪

ఉ॥ చిన్నతనంబునుండియును జేవను బొల్చెడు బోధనంబులన్
మన్నన గల్గి యీఘనుఁడు మంతువుతోడుత ధారుణీస్థలిన్
పన్నుగఁ జేయుచుండెడిని బాగుగ వీరి సుచర్యలేరి కా
నెన్నగ శక్యమే మదిని యెన్నివిధంబుల నెంచిజూచినన్. ౬౫

శా॥ ఈదివ్యాత్ముఁడు తల్లిదండ్రులకు దా నింపై విరాజిల్లుధీ
బోధల్ జేయును దౌష్ట్యభావమిలలో పోకార్చిసద్భావముల్
పాదుర్భావముఁ గల్గఁజేయుటకునై బాగొప్పఁగా శేముషీ
సాదమ్మా మతిమంతుఁడీయనఘునిన్ శ్లాఘింపగాశక్యమే. ౬౬.

ఆ॥ వె॥ ఇంటఁగల్గువారి కెల్లరికి నితండు
దివ్యమైనబోధ తేటఁబఱెడు
తీరుగా నౌనర్చి ధారుణి నదియును
గాక నీఘనుండ జోకతోడ. ౬౭

కం॥ ఒకతరి నీతనివారలు
పరికటితముగ తీర్థయాత్ర బాగుగ జననీ
యకళంకుడె యీాగతి వా
రికిబోధలఁ జేసెనపుడు శ్రీకరబుద్ధిన్. ౬౮

సీ॥ తీర్థయాత్రల వెంటఁ దిరిగినచోఁగల్గు
ఫలితమేమియు లేదు వసుధలోన
దేహపరిశ్రమ తీక్ష్ణంబుగాఁగల్గు
ధనవ్యయంబును గల్గు ఘనముగాను
యారీతిగా ధనవ్యయము జేయుటకంటె
దాన ధర్మము మీారు పూనిచేయఁ
జాలరే యిటువంటి గోలలందునఁజిక్కి
నేల వట్టిభ్రాంతి యే సుమిఁగుది,
ఆ॥ వె॥ యంచు బోధఁజేసె నామహానీయుండు
విమలబుద్ధి తోడ విపులముగను
శాల్యమందెయిట్టి పరమకృత్యములను
యెవరు సేయనేర్తురీధరిత్రి. ౬౯

భూతిలకము.

వీరలు బాల్యమునుండి భవ్యవివేకబోధను జేయునా
తీరున మౌనమునందు నుండియు దివ్యమైనసుబోధనల్
చేరి పౌనర్భుచునుందు రెప్పుడుఁ జెన్నుగాజనపాళికిన్
ధీరుఁడు పావనుఁడైవెలింగెడి ధీసుభూషణుఁ డాతఁడున్. ౨౦

కం॥ ఈమాడ్కిని నుండఁగ నీ
పామరగుణరహితు గురువుభవ్యచరితయౌ
ధీమతి యాచందమ్మయు
తామహిలో దేహయాత్రఁదగముగియించెన్. ౨౧

సీ॥ అపుడీసుధీవరుండకళంకమతియైన
యాదివ్యసాధ్వికినవనియందు
నుత్సాహ మొప్పఁగా నుత్సవంబులను దాఁ
జేయించుచుండునుశ్రీకరముగ
నీమెయందున వీరికెంతటి భక్తియో
వర్ణింపశక్యమే వసుధలోన
మౌనియై యుండియున్ మహితుఁడీమెకు నుత్స
వములజేయించెను బాగుగాను.

తే॥ గీ॥ పరమపావనుఁడైన యీవరగుణునకు
భక్తిశ్రద్ధలు నీమెపైఁ బ్రబలముగను
నున్నవంచును మదిలోన నుర్వియందుఁ
జక్కగాఁ దెలియఁగ నిదె సదృశమగును. ౨౨

వ॥ పిమ్మట. 23

ఉ॥ కొన్ని దినంబు లీఘనుఁడు గూర్మిని మౌనమునందునుండియున్
వన్నెను వెల్గుచున్నదగు భవ్య ప్రిమన్ గనుగొన్న పిమ్మటన్

సకల దుఃఖములను సాతము(జేయుటకైన(
విమలమైన బోధనము లొనర్చె. ౮౪

సీ॥ అనఘు(డీమహానీయు(డజ్ఞానమును బాపు
బోధనంబులుపెక్కు- లీధరిత్రి(
జేసెనైనను గాని భాసురంబుగ వీరి
బోధనంబులనూని పుడమి సర్వ
సంగంబులనువీడి సన్న్యాసమునుబూని
వసుధ మౌనానందవాణి యనగ
వెలయనొక్క- యువిద విమలసద్గుణ
వతియై వెలుగొందుచునామెగాక;
తే॥ గీ॥ నింకకొందఱుసజ్జను లీమహాత్ము
నంచితంబగు బోధల ననుసరించి
భక్తజనసమాజంబను భవ్యనామ
మలర నుండిరి ధాత్రిలో నక్క-జముగ. ౮౫

క॥ మహిదేహావియోగమునీ
మహనీయుఁడు పొందెనైన మరలజన్మం
బిహలోపల నెత్తినవిధి
మహితులు ప్రియ శిష్యులొకరు మాన్యనకుం డెట. ౮౬

సీ॥ అజ్ఞానమనియెడి నంధకారము(బాప
నీజ్ఞానిబోధయే యినుని కాంతి
కామక్రోధాదిగా(గలశత్రులజయింప
నీమహితునిబోధ నెంచ బలిమి
రాగమును నసూయ త్యాగంబు(గావింప
నీగుణనిధిబోధ యేమహితము

ఘనమైన పరమార్థ మనుభాగ్యమొసఁగ నీ
ఘనునిసుబోధయే గాంచదాత;

తే॥ గీ॥ గాన శుభకరమైన యీజ్ఞానిబోధ
నములను గ్రహించి యెల్లరు నయముగాను
మనసునందున నెప్పుడు మఱువకుండ
సల్పినెడ సద్గతిని గందుు జగతి యందు. ౮౭

సుగంధి॥ దేవ దేవ! పాపనాశ! ధీవరా! గురూ! హరీ!
శ్రీవిశిష్టమైనధీసుసేవధీ! మహాత్మ! యో
పావనా! పరాత్పరా! సుభక్తవందితావ్యయా!
భావుకమ్ము నై వెలుంగు భవ్యధీ! సుభూషణా! ౮౮

ఓం



సద్గురు

శ్రీరంగావధూతలవారి

జ్ఞానబోధ.

ఉ॥ కన్నులులేనివారు దివిఁగాంచఁగలేక దివాకరుండు లే
డన్నవిధంబుగా జగతినంతటనిండి వెలుంగుదేవునిన్
గ్రన్నన భక్తిహీనులిటుఁ గాంచఁగలేకయె దేవుఁ డెందులే
డన్నను చెల్లునే? యివియు నజ్ఞులవాక్కులు గావె చూడఁగన్. ౧

ఉ॥ మౌక్తికసంగ్రహాలుఁడయిన మానిసి యమ్మహినెక్కుడైనయా
సక్తిని వారిధిన్మునిఁగి సాహసికంబునఁగష్టమొందియా
మౌక్తికమున్గనుంగొనెడి మాడ్కిని దేవునిఁ జూడనెంచినన్
భక్తియుశ్రద్ధలన్ సలిపి వావిరియా శ్రమలొందిగాంచనౌ. ౨

చ॥ ఘనమగుపారమార్థమును గాంచ పరాత్పరు నెప్డు ధాత్రిలో
ననయము భక్తి సేయుచును నైహికవాంఛల నించు కేనియున్
మనమున నుంచకుండ నవి మాను నొనర్చియు నిశ్చలస్థితిన్
గనుఁగొని యుండె నేని మది గాంచగనౌ పరమార్థ భాగ్యమున్ 3

చ॥ అగణితభక్తిచే భగవ దర్చనఁ జేయుచు నిర్మలాత్ములై
జగతిని గల్గుసర్వములు జాలము లంచు మనంబునందుఁ దా
ము గణుతిఁ జేసి భ్రాంతులు సమూలముగా నెవ రుత్తరింతురో
తగ నిల వారలే ఘనులు ధన్యులు ధీరు లటంచుఁ జెప్పనౌ. ౪

చ॥ ధర విషయంబులే దమకు దైవము లంచుఁ దలంచుచున్ మదిన్
విరివిగ దేవభక్తి నిల ప్రేమము తోడుతఁ జేయలేక సూ
కరముల మాడ్కిగాఁ దిరుగు కల్మషచిత్తులు వేగిరంబు నేఁ
బరువడి ఘోరమౌ నరక బాధలలోఁ బడి పోదు రిమ్మహిన్. ౫

క॥ అంగారంబుల నేగతి,
బంగారము నేవిధమున భావింతురొ యా
భంగిని లోకముపైనను
మంగళకరు దేవు నెడను మది నుంచవలెన్. ౬

చ॥ పెఱతలపుల్ మనంబునను బెట్టక నిశ్చలమానసంబుతో
నురువడి భక్తి శ్రద్ధలను నూఁతఁగఁ జేకొని యెల్లవేళలన్
తెఱవు ధరాతలంబునను దేవుఁడె నాకని నిశ్చయంబుగా
సరవిని నెంచి దేవు నిల సంస్తవమున్ బొనరింపఁగా వలెన్. ౭

మ॥ అనయం బీగతి దివ్య మానసముతో ధ్యానంబుఁ గావించుచున్
మనమున్ దేవుపదారవిందములపై మగ్నంబు నొందించియున్
తనువుంగూడ నెఱుంగకుండ నెపుడున్ ధాత్రీతలంబందు వే
గనయం బైన పదంబు వేడుకలరన్ గాంచంగనౌ బాగుగన్ ౮

చం॥ తన పరిపూర్ణమానసమె ధాత్రి శుభంబు నొసంగు దైవమం
దున నిసుమంతయేని సుఖదుఃఖములన్ గలిగించునట్టియా
గొనములు లేవు గావునను గూరిమితోడుత నమ్మకంబుతో
డను పరమాత్మ నెప్పుడును డంబుగ వేడుచు నుండఁగావలెన్. ౯

కం॥ మరియును ధారుణిలో నొక
పరమాత్మయె సర్వవ్యాపి బాగుగనంచున్
విరివిగ భేదంబులనిడి
సరగున సర్వంబు దైవసమముగ మదిలో. ౧౦

ఉ॥ ఎంచుచు బ్రహ్మ విష్ణువు మహేశులు మున్నగు సర్వమూర్తులం
దించుక నైన భేదముల నిమ్మహి లోపల మానసంబునం
దుంచక యెట్టిమూర్తి యెడ నుండును మానస మట్టిమూర్తి నే
పంచమమైన భక్తి నిలఁ బాగుగ దానిని వేడఁగావలెన్. ౧౧

కం॥ తన మనసే దేవునెడన్
ఘనభక్తిం గలిగియుండుఁ గాంచఁగనా దే
వుని నెల్లవేళ నారా
ధనఁ జేయుచు నుండవలయుఁ దగినసుబుద్ధిన్. ౧౨

కం॥ మోక్షము దక్క నితరపుట
పేక్షల నన్నిటిని వేగవీడియు మోక్షా
పేక్షమనంబున నుంచియు
నక్షయమగు భక్తి దేవు నారాధనముల్. ౧౩

కం॥ గావించుచు నిసుమంతయు
భావంబున పెఱతలఁపులఁబట్టింపక స
ద్భావముతోడుత దేవుని
సేవలనే చేయువలయు శ్రీకరలీలన్. ౧౪

కం॥ ఇతరులచేతను భూషణ
లతులితముగ నొందుకొఱకు నవనీస్థలిలో
హితవుగ దేవునిపూజలు
జతపడియొనరించి నెడలసంగతితోడన్. ౧౫

కం॥ ఫలమునుగాంచఁగఁజాలరు
తలఁపఁగ నిసుమంతయొనతగనిలలో గా
నలలామమైన బుద్ధిని
తొలగింపఁగ వలయు నట్టిదుష్టతలంపున్. ౧౬

మ॥ ఇలలో నాకలిలేనిమానవులుదా మింపొంద నాహారమున్
తలఁపంగాఁ దిననిచ్ఛఁజేయ రిటులే దైవంబుపై భక్తిలే
కలలిన్ బుద్ధివిహీనులై చెలఁగుచున్ గాకృత్యముల్ చేయువా
రలు పూజాదులయందుఁగొంచమయినన్ శ్రీద్ధాళువుల్ గారుగా. ౧౭

కం॥ ధర వస్తువులన్నింటిని
విరివిగ దైవస్వరూపవిధముగ మదిలో
పరిపూర్ణభక్తితోడుత
నరయుచునుండంగవలయు నధికసుభక్తిన్. ౧౮

ఉ॥ ఇట్టి సుబుద్ధియే ఘనుల కింపుగ నుద్భవ మొందునోగదా!
అట్టిమహాత్ములీధరణి నవ్యయమై యలరారుచున్నయా
యిట్టలమైన సౌఖ్యపద మింపుగ సంశయ శూన్యచిత్తులై
నెట్టనగాంతు రంచు నిల నిక్కముగా వచియింపఁగాఁదగున్. ౧౯

కం॥ ధ్యానముఁ జేయునపుడు తన
మానస మిసుమంతయైన మాలిన్యములో

హీనవిషయజాలంబుల
లోనికిఁ బోనివ్వకుండ లోబఱచితగన్. ౨౦

కం॥ నిశ్చల చిత్తముతోడుత
నాశ్చర్యకరముగ దేవుధ్యానంబిలలో
నిశ్చింతను గావించుచు
నిశ్చేష్టితులైనయెడల నిశ్శ్రేయసమున్. ౨౧

తే॥ గీ॥ నివ్వటిల్లును ధాత్రిలో నిజముదీని
కించుకేనియు సందియం బెంచఁగూడ
దంచితంబగు ముక్తిని గాంచఁదలచి
నెడలనిశ్చలధ్యానమే పడయవలయు ౨౨

కం॥ ఏకాంత భక్తి నల్పుచు
జోకను విషయేషలనెడు శోకకరములన్
పోకార్చినిశ్చలస్థితిఁ
జేకొని పరమార్థపదవిఁ జెందగవలయున్. ౨౩

కం॥ తగ నిష్టదేవుపదముల
నగణితముగ భక్తితోడ నవనీస్థలిలో
నగరిమచేతను నిశ్చల
మగుధ్యానముఁజేయువలయు నధికసుబుద్ధిన్. ౨౪

కం॥ నవరంధ్రంబులు గలిగియు
భువిలోపలఁ జీమురక్తమును మాంసముతో
డవసామయమై యున్నత
నువు రోతను యిట్టిదంచు నుడువగవశమే? ౨౫

కం॥ తలపఁగ నతిహీనంబగు
మలమూత్రము చేత నిండి మలినములౌ పే

గులు కండలు క్రిమిజాలము
గలిగి ధరాతలమునందుఁ గడుహేయములౌ. ౨౬

కం॥ నరములు చర్మముగల్గియు
నరయఁగ బలువైనకీళ్లు నస్థులతోడన్
విరివిగ దుర్గంధముతో
ధరణిని చరియించునట్టి తనువిదిచూడన్. ౨౭

కం॥ జననము మరణము జాడ్యము
లన ఘనవేదనలతోడ నరయుంగా ధా
రుణిలోపల జలబుద్బుద
మనఁదగివర్తించుచుండు నస్థిరగతితో. ౨౮

కం॥ బాలత్వము కౌమారము
తాలుచు యవ్వనము ముసలితన మనఁగ నిలన్
నాలుగవస్థల నెప్పుడు
వాలాయము వీనియందు వచ్చెడి బాధల్. ౨౯

తే॥ గీ॥ వర్ణనముఁజేసి చెప్పగావసుధలోన
శక్యమేయేరికేనియుఁ జాలగాను
ఇట్టి కష్టముల్ మనసులో నెంచిచూడ
యెచ్చటైనను నుండునే నచ్చుగాను. 30

ఉ॥ కావున ఘోరబాధల కగారముగా విలసిల్లుచున్నయీ
చావును పుట్టువుఁ ముదిమి చాలఁగ బాల్యము యౌవనంబుతో
నీవసుధాతలంబునను నించుక సౌఖ్యము నొందఁజాలకే
కేవలదుఃఖఖానియయి కృచ్ఛ్రములంబడి పోవునెప్పుడున్. 31

కం॥ ఇటువంటిశరీరముపై
తటవిటమగు మోహ మంది ధారుణిలోనన్

చటులంబగు వేదనలను
తటికునఁబొందంగనేల? తగ నీభ్రాంతిన్. ౩౨

కం॥ విడిచియు వేగిరమే బరు
వడి దీని తెరంగెఱింగి బాగుగ మదిలో
కడువడి మోక్షానందముఁ
బడయగ యత్నించవలయు భవ్యమనీషన్. ౩౩

కం॥ ఇల ధనసతీసుతులపైఁ
దలపగ మోహంబునొంది తగమదిలోనన్
జెలఁగుచునుండుటచే కే
వలదుఃఖముగాంతురి దీన బాగుగనెపుడున్. ౩౪

కం॥ అరసి మహాఘోరంబగు
నరకము ధనసతియు సుతులనంబడునవి యం
చెఱిఁగియునీవిషయంబులు
పరితాపకరంబులంచు వసుధాస్థలిలో. ౩౫

కం॥ ఇంచుకభ్రమ వీనిపయిన్
నుంచక యతివేగ చెండియును మరి మదిలో
నెంచగ ఘనదుఃఖములని
చంచలమగుతృష్ణ లెల్ల సరగున విడనా. ౩౬

కం॥ సతియను జాలములోఁబడి
వెతలొందుటకంటె ధాత్రి భీకరశిఖిలో
దృతమునఁబడి దుఃఖము సం
తతమును గనుగొనుటమేలు దైవారంగన్. ౩౭

కం॥ సుతులనగాఁ దన నెప్పుడు
నతులితముగ దుఃఖకూపమందునఁ ద్రోయన్

ప్రతిహింసఁ జేయబుట్టువి
తత యమభటులంచు మదినిఁదలపఁగ వలయున్. ౩౮

క॥ అర్థము పరసౌఖ్యంబును
వ్యర్థము గావించి దుఃఖమందించి ధరన్
సార్థక మొసఁగదు గాని ని
రర్థకమగుదీనిపొత్తునగు విడువంగన్. ౩౯

క॥ యోషా ధనసుతులనఁబడు
యీషణములయందు ధాత్రినించుకయైనన్
యేషలులేనెడ జ్ఞానస
భూషణము లభించి సౌఖ్యములు చేకూరున్. ౪౦

ఉ॥ తల్లియుఁ దండ్రి బాంధవులు ధారుణిలోపలఁ గల్గియున్న యా
యెల్లరు నిత్యమంచు మదినెంచి భ్రమించి చరించిరేని దాఁ
దల్లడమంది దుఃఖమును తత్క్షణమే గనఁగల్గుఁ గావునన్
కల్లయటంచు సర్వభ్రమఁ గ్రన్నన వీడగనౌ మనంబునన్. ౪౧

క॥ అతిహేయములగు విషయము
ల తెరంగు నెరింగియును లలామమయినన
స్మృతితోడుత నెల్లప్పుడు
నతిశయమగుదుఃఖములను హతమొనరుపనౌ. ౪౨

క॥ ఎంచగ సంసారంబును
మించిన ఘనదుఃఖవనధి మేదిని గలదా!
సంచిత జాలంబులచే
వంచనఁ గావించుచుండు బలువుగ నెప్పుడున్. ౪౩

క॥ కన సంసారము విషయము
లను వానికి ఖానియై మహాక్రూరంబౌ

ఘనదుఃఖంబులతోడను
ఒనరుగ విలసిల్లుచుండు నుర్వీస్థలిలో. ౪౪

కం॥ ఇది యొక ఘనజాడ్యముగా
మదిలోపల నెంచవలయు మహి నీజాడ్యం
బొదకుని బాపుకొరకునౌ
షధమేదియు లేదు ఘనవిషయములపైనన్. ౪౫

కం॥ యుక్తముగా ఘనమైనవి
రక్తిని గనియున్నవీత రాగౌషధమే
ముక్తముఁ జేయును దానిను
శక్తియిదే సంచితముఃను సరగునఁ ద్రుంచున్. ౪౬

కం॥ సంసారంబే శత్రువు
సంసారంబధికమైన సంతాపం బా
సంసారముచేఁ గల్గెడు
హింసల నిటునంటివంచు నెన్నగవశమే? ౪౭

కం॥ సకల విషయజాలంబుల
నకలంక మనంబుతోడ నవనీస్థలినే
రు కడువడి విడెదరో వా
రికి హస్తామలకమౌను శ్రీకరపదమున్. ౪౮

కం॥ తలప విషయజాలములోఁ
జెలువుగ సుఖమున్న దనుచుఁజెప్పెడి వారల్
తులతూగుచు దుఃఖముచే
కలవరపడు చుందు రకట! కలకాలంబున్. ౪౯

ఉ॥ దరియును నంతులేనిదయి దాటుటకైననువీలులేక భీ
కరమగు మోహలోభ మద కామము మున్నగు ఘోరమహాగ్రహా

కరమయి దుఃఖతోయములు గల్గినసంసరణంపు ఘోరసా
గరమున ముస్గు వారిలనుఁగాంచగలేరిసుమంత సౌఖ్యముల్. ౫౦

ఉ॥ గానను యిట్టి ఘోరమగుగాటపుబాధలలోనఁ జిక్కి కే
బూనగనో విరాగమును భూతదయాప్తియు శాంతబుద్ధియున్
మానము దివ్యచింతయును మౌర్ఖ్యగుణంబుల శూన్యచిత్తమున్
జ్ఞానము నీయ నియ్యవియె సాధనలంచు నెరింగి యిమ్మహిన్. ౫౧

ఉ॥ దీపికమీఁద రాలుచు మృతిం గను పుర్వులమాడ్కి దుర్జనుల్
పాపపుటైహికంబులకుఁ బాల్పడిపాడయిపోదు రక్కటా!
దాపున నెందరో మహిని దండుగ యేమలఁజిక్కి ఘోరమౌ
నాపదలొందుచుండుటను నారయుచుండియు బుద్ధిహీనులై. ౫౨

కం॥ ముందరిచేటు నెరుంగక
బంధంబున తిండికొరకుఁ బడి యావెనుకన్
కొందలమందెదు నెలుకల
చందంబున నాశ చేతజగతీస్థలిలో. ౫౩

కం॥ బహుదుఃఖాస్పదమౌనీ
యిహసుఖకాంక్షలను జిక్కి యెంతో తెరుచా
తహతహపడుదురుమాయా
మహిమముఁగనుగొనగలేక మౌర్ఖ్యజనంబుల్. ౫౪

కం॥ ధర నెలతలమాతలవలె
విరివిగపురుషులజనకులవిధిదలచిమదిన్
కొరగాని భ్రాంతులుడిగియు
పరమార్థముకొఱకు వేగఁ బాటునుపడుడీ. ౫౫

చం॥ అడవిని సర్వమున్నరికి యావలవైచినఁ దోడనిల్వ కే
చెడుగగుజంతుజాల మిల శీఘ్రముగాఁ బరువెత్తి పోవుకై

వడి నరివర్గమున్ మదిని వర్జనఁ జేయమనోవికారముల్
విడివకు గాన వీని నిల వీడవలె న్వనిఁ జెండినట్లుగన్. ౫౬

చం॥ మనసునకుండునట్టి బహుమాధ్యపువృత్తుల నెల్లఁ జెండుచున్
గుణరహితంబు నొందుటకుఁ గూరిమి నాత్మవిచారణంబు నే
బొనరుపనా మహీస్థలినిఁ బొందుగ నిర్గుణమైన మార్గమున్
గనుగొన నీవిచారణయె గావలెఁ గావున దీనినెంచుచున్. ౫౭

కం॥ అస్మృతముఁ గాడుటయునిలఁ
గుణరహితము ఖలుల చెలిమి రోషపడుటయున్
ఘనమగుదోషంబులుగా
ననునలివీడంగవలయు నయముగ ధరలో. ౫౮

కం॥ మమకారమహంకారం
బు మొదలుగనుగల్గునట్టి ముష్కరచేష్టల్
సమయించి వేగిరంబున
నిమలంబగు స్థితినిఁగన్న విశ్రాంతియగున్. ౫౯

కం॥ మనసున క్రీధాగు
ననుసరియగు నట్టితోవ నయముగఁ జూడం
గను యేదియు సాటిగ నే
దని చెప్పగ సందియంబు నరయగ గలదే? ౬౦

కం॥ చేతస్సును లోఁబరచిన
భూతలమున సర్వదుఃఖముల మించియువి
ఖ్యాతంబగు పరమార్థము
చేతోమోదంబుతోడఁ జెందుదు రెపుడున్. ౬౧

శా॥ స్వాంతంబే ఘన సౌఖ్యదుఃఖములునున్ సంసారమున్ ధాత్రిలో
నెంతే నెక్కువయా వివేకపదమున్ యేపైన భాగ్యంబులున్

ప్రాంతంబున్ మరిమధ్యమున్ తుదయునీప్రాణాంతమున్ పుట్టువున్
భ్రాంతి భ్రాంశము పుణ్యపాపములు ప్రాపంచంబుసర్వంబిలన్. ౬౨

కం॥ మననసబడియెడి దానినిఁ
గనుగొన నెవ్వారికైనఁ గానియశక్యం
బనఁ జెల్లును గాదే! మన
ననగానలదానిమహిమ నారయవశమే. ౬౩

కం॥ కొండగుహాలు కానలయం
దుండియు నచ్చోటఁ జాలయుగ్రపుబాధల్
మెండుగ నొందుచునుండెడి
దండితపసులెరుగ కష్టతరమగు మనసున్. ౬౪

ఆ॥ వె॥ గాలినైనగాని కరతలమందునఁ
బట్టవచ్చు మనసుఁ బట్టరాదు
నింతమహిమయంచు నెంచగా శక్యమే!
మానసికపుమహిమ ఘనముగాను. ౬౫

కం॥ స్వాంతముమాయయె మాయయె
స్వాంతము గావునను దీనిసరవినిఁ గనియున్
మంతువులొద్భుత వేగమె
ఆంతర్యపుస్థితులనెల్ల నారయవలయున్. ౬౬

ఆ॥ వె॥ పాదతలమునందు పత్రిసూచిగుచ్చు
కొనగ కంటకంబునను దులిచెడు
విధిని మనసుతోడ హృదిని వీడఁగఁజేయ
వలయు నెల్లవారు బాగుగాను. ౬౭

శా॥ లోకాలోకములెల్లఁ గెల్చి తనకున్ లోఁజేసుకోవచ్చునా
జోకన్ దట్టములైన ముండ్లపయినన్ నూటిన్‌బరుండగనా

మాకీయాపద లేదటంచనగనౌ మాహాత్మ్యముల్ జేయనౌ
సాకల్యంబు నెరుంగనౌ గగనసంచారంబుఁ గావించనౌ. ౬౮

కం॥ మరి పరకాయప్రవేశము
విరివిగఁజేయంగనౌను వేడుకతోడన్
పరగ సమాధికి మేమిక
నరిగెదమని చెప్పుకొనగనౌ మున్ముందన్. ౬౯

ఆ॥ వె॥ అకట యెన్నిమహిమలైనఁ జేయఁగనౌను
గాని ధాత్రిలోనఁ బూనికలర
నాశ యనెడి దాని నరసి నాశముఁజేయ
వశముగాదు యెంతవారికైన. ౭౦

కం॥ యెలుకలు పిల్లులకుం గ
న్నులు లేకయె యున్నయెడల నొవ్వఁగఁజేయున్
వలువిధుల నిల్లు జాగ్రత
తొలగినచోహృదినిఁ జొచ్చి దుష్టగుణంబుల్. ౭౧

కం॥ ఘనబాధలఁబెట్టును గా
వున నీని నెరింగి నెరుకఁబూనియు వేగన్
మనసున జాగ్రతఁ దొలగినఁ
బని గలిగియెయుండవలయుఁబ్రౌఢిమతోడన్. ౭౨

ఆ॥ వె॥ మనసు నెరుగఁజేయ మహి నేదియునులేదు
మనసుచే నఖిలములును దెలియును
గాన నేవిషయములేని మనసుచేత
మనసునెరుగవలయు మానుగాను. ౭౩

కం॥ సంకల్పంబొదవకమును
సంకల్పముఁ గల్గిమరల సమసినపిదపన్

శంకరహితసుఖమొదవుఁ
సంకోచములేదు దీని సరసతతోడన్. ౨౮

కం॥ యెరుగం జాలక యజ్ఞులు
విరివిగ సంకల్పమొందువీకను బడియున్
తరుగనిదుఃఖములోఁబడి
తెరవెరుగకఁ గుందుచుందు్రి తీరుగనెపుడున్. ౨౯

కం॥ యెల్లప్పుడు నొకరీతిగ
యుల్లంబును నిల్పువార లొప్పుగ మదిలో
నుల్లాసముఁ గనుఁగొందురు
తల్లడమునుఁ గనరు నారుతగఁ జిత్తములో. ౩౦

కం॥ పరదోషములెన్నంగడు
తొరగాఁగాన్పించినల్పదోషములైనన్
పరగన్వదోషంబులుదా
మరయుగఁ గనరావయెంత వైననుగానీ. ౩౧

కం॥ ఘనమగు రోగంబిదియే
ఒనరుగ మదిబాగుఁజెంద కుండుటకిదినా
శనమునుఁ జెందినచో భా
గునుఁ గనుగొనుసర్వజనము కూరిమితోడన్. ౩౨

శా॥ సర్వాఘంబులు వీడుచున్ విమలుఁడై సద్వర్తనల్ గల్గియున్
నిర్వేగంబు సుబుద్ధియున్ స్థిరతయున్ నిర్వైరమా స్వాంతమున్
నిర్వాదంబు చెలంగగన్ త్రిగుణముల్ నిర్మూలముంజెందఁగా
నిర్వాణుండయి యున్నవాఁ డొకడెగానేమమ్ముగా నెప్పుడున్. ౩౩

శా॥ ఆచార్యుండన నొప్పగాని యిలలో నన్యాయకృత్యంబులన్
బ్రాచుర్యంబుగఁ జేయుచున్ విరివిగై ప్రాగల్భ్యమైనట్టిదా

వాచాలత్వముఁ జూపుకొంచుగురువుల్ బాగొప్ప మేమంచుదా
సాచవ్యంబొక యించుకేని గనకేనంచారముల్ జేయుచున్. ౮౦

తే॥ గీ॥ అధికసంకల్పమయులరై యలరుచుండు
రట్టివారలగురువర్యు లంచు నమ్మ
వారు పొందెద రిక్కట్లు ఘోరముగను
గాని సుఖ మించుకేనియుఁ గాంచలేరు. ౮౧

కం॥ గానను యిట్టి గురువులను
జ్ఞానులటంచెరిగి వారి కాకృత్యములన్
మానుగఁ దెలియక యాధీ
హీనుల నమ్మంగఁ జెడుదు రిమ్మహిలోనన్. ౮౨

ఉ॥ ఇంతకు నెంచి చూడ నొక యించుక సంగములేని దివ్యుఁడే
సంతత మింపుమీరగను సద్గురుమూర్తి యనంగ నొప్పుఁ దా
నంతియె కాని జాలముల నగ్గలమౌగతిఁ బన్నుకొంచు బల్
తంతులుఁ జేయుచున్ జెలగు దాంబికులుగారుగ సద్గురూత్తముల్.

కం॥ వేదాంతులరము మాకే
బాధలును లభించ వెటుల వర్తించినగా
నీధాత్రి ననెడి దుష్టులు
వేధనలే పొందగలరు వేగిరమె మదిన్. ౮౪

కం॥ రాగద్వేషము లనునవి
బాగునుఁ గల్గించనట్టిపాపులు గానన్
సేగినిఁ బాయుగఁ దలఁచిన
వేగమె యవి వీడవలె వివేక మనీషన్. ౮౫

చం॥ సలిలముచేత నానుచును చల్లగనుండినయగ్గిపుల్లదా
వెలుగదు మెంత రాచినను వేడిమిగా దొక యించుకేని యా

లలిని విచారవారినిధిలగ్నమునై తనదుస్వభావచే
ష్టల నెడఁబాసినట్టి మతి సంస్కృతమై యట కేగ దెన్నడున్. ౮౬

సీ॥ జననంబు మరణంబులను బాధలకు మనః
కల్పవికల్పమే కారణంబు
గాన దుఃఖసహితమైనపుట్టువుచావు
లెడఁబాయఁదలచినఁ దడవుసేయ
కయొ వికల్పమును సంకల్పంబు లనఁబడు
చిత్త వికారముల్ చెండివేయ
వలయును సంకల్ప మిలఁ నెప్పుడు నసింప
నపుడె జరామృతు లంతరించు.

ఆ॥ వె॥ నిరుపమానవసతి నిశ్చయముగను ల
భించుసంశయ మిల నించుకైన
లేదటంచు సమ్మఁగాఁడగు నెల్లరు
సలలితంబుగాను జగతియందు. ౮౭

ఆ॥ వె॥ ద్వేషము దోషమనెడుదౌష్ట్యగుణంబులఁ
బట్టి మనసునందుఁ బెట్టి వేగఁ
జెండివేసి యెడల దండియౌ సౌఖ్యము
తగ లభించు జనుల కగణితముగ. ౮౮

కం॥ ఎరికి కోర్కె నసించునో
వారికిఁ బరమార్థపదవి వశమగు గానీ
ఘోరోరుగసమమగునీ
కోరికకలవారి కద్దిమదుగుపడదుగా. ౮౯

కం॥ నిత్యానిత్యముఁ దెలుసుక
సత్యంబైనట్టి పదవి సరగునఁ బొందీ

నిత్యత్వముఁగనువారలు
అత్యంతము సుఖముఁగందురి యవనీస్థలిలో. ౯౦

సీ॥ అజ్ఞానమనియెడి నంధకారముఁ బెంప
మదమత్సరంబులు మాత్సర్యములు
యిలభక్తిశ్రద్ధలఁ బొలియింపఁజేయ శ
రీరాభిమానంబు కూరిరసూరి
సత్వాదిగుణములు సమయింపఁజేయ పా
తకులతోడిచెలిమి దగరసుండి
ఘనమనోశక్తిని ఖండించివేయును
యవనిలో విషయేచ్ఛలనులుచూడ;
తే॥ గీ॥ గాన మదమత్సరము లభిమానమును ఖ
లుల చెలిమియును సర్వశోకాలనువీడి
నిర్మలంబగు మదిఁగల్గి నిత్యమైన
పదవినొందగ వలయును బాగుమీర. ౯౧

కం॥ నవనీతమునం దేఘృత
మవనినిఁ గాంచంగఁగల్గు నావిధమున నా
త్మవిచారణఁ జేసినయెడ
పరివిమలమగుతనస్వరూపు బాగుగఁదెలియున్. ౯౨

మత్తకోకిల॥ దర్పణంబున దేహమెల్లయు ధాత్రిఁ గన్పడురీతి గా
దర్పనాశనమౌ మనంబున దౌష్ట్యమెల్లయుఁబెండియున్
నేర్పుతో సువిచారణంబను నిద్దమైనటువంటి యా
దర్పణంబున నాత్మరూపము తక్షణంబునఁ దోచెడిన్. ౯౩

మత్తకోకిల॥ పంచదారనువీడి చౌటిని భక్షణంబునుఁ జేయన
ట్లంచితంబగునట్టి నిర్వాణయంపుసౌఖ్యము వీడియున్

వంచనంబును గల్గఁజేసెడి పాపమా విషయేచ్ఛతో
సంచరించెడివారి వెట్టిని శక్యమే మహిఁజెప్పగన్. ౯౪

సీ॥ కాళికిబలియివ్వఁగా మేకలనుదెచ్చి
పసుపుకుంకుమతోడ బాగుమీర
శృంగారములఁ జేయ పొంగు తమకు ముందుఁ
జేయబోయెడి పెద్ద చేటెరుగక
నీరీతినే యజ్ఞు లిహవిషయంబులు
జుట్టికొన్నకొలది మట్టుమీరఁ
దగ సౌఖ్యమని తాము తలచుకొనుచును విర్రి
వీగుచుందురు చాల వీకతోడ;

ఆ॥ వె॥ తనకు వెంటవచ్చు ఘనదుఃఖ మెఱుగక
వెనుక కష్టములను గనెద రకట!
నరసి చూడ ధాత్రి నవివేకమున కన్న
పిచ్చితనముకలదె హెచ్చుగాను. ౯౫

మ॥ కలలోఁ దోచెడిసర్వముల్ నిజముగాఁ గాన్పించు మేల్కొన్నచోఁ
దొలగున్ గంటికిఁ దోచకుండ నిటులే దుర్వారమాభ్రాంతి దా
మలుగంగా నలరారుచున్న జగమేమాయంబుగాఁ బోయెడిన్
తెలియం గావలె దీనిబట్టి భ్రమయే తీరా జగం బంచిలన్. ౯౬

కం॥ ఆకాశమె బ్రహ్మంబని
వీకను వచియించుచుంద్రు వింతగ ధరలోఁ
జోకను కొందరు మనుజులు
ఆకాశంబెట్లు బ్రహ్మమగు గాంచంగన్. ౯౭

ఆ॥ వె॥ సూకరమును దెచ్చి చూపి నందియనిన
భంగి నాకసమును బ్రహ్మమనుచు

పల్కునట్టివారి వాక్కులనమ్మగాఁ
దగదు యేరికైన జగతియందు.

కం॥ ఎన్నటికిని యాకాశము
పన్నుగ బ్రహ్మంబుగాదు పరికింపఁగనే
చిన్నెలు లేనిదె బ్రహ్మం
బన్నది యెరుగంగవలయు నమలమనీషా. ౯౯

సీ॥ పగలు రాత్రియు రెండు తగనేకమైనఁ బ్రా
పంచంబు నసియించుఁ బాళిమీర
వుల్లసీదలు రెండు నుండనిచో గుడ్డ
యూపమే లేకుండు యూఢిగాను
నీరీతినే మది నెంచగా రాగంబు
ద్వేషంబు లివి రెండు వీడిపోవ
సౌఖ్యదుఃఖంబులు సత్యంబసత్యంబు
నీవు నే ననునవి నిలువకుండఁ
తే॥ గీ॥ బోయి యేమియులేనట్టి ముక్తి పదవిఁ
గలిగి యానందవార్ధిలో ఘనముగాను
నోలలాడంగఁ జేసెడి నొప్పగమదిఁ
గానరాగంబు ద్వేషంబు మానవలయు. ౧౦౦

కం॥ మదిలోఁగల గుణములచే
యొదవును జననంబు మరణమొప్పౌగ గుణముల్
విదిలిచినెడ తనహృదినే
యదురును లేదమలసుఖము నందిచరించుఁ. ౧౦౧

కం॥ నిశియందున దీపంబును
పొసగింపఁగ వలయుఁ దమము పోవుటకొరకై

మేదునుకుఁ గనక సౌఖ్యము
నే దండిగఁ బొందుచుందు రెప్పుడునతీతుల్. ౧౧౪

కం॥ పరమనగానదియేమో
మరుగుననున్నట్టిగొప్ప మండలమునుచున్
విరివిగఁ దలచెదరజ్ఞులు
నరయగ నాపరము కరతలామలకగతిన్. ౧౧౫

కం॥ విలసిల్లుచుండి దానినిఁ
దెలియంగాలేకపరముతీరుగనెచటో
యలరారుచుండునని మదిఁ
గలవరమునుఁ గాంతురకట జ్ఞానములేమిన్. ౧౧౬

ఆ॥ వె॥ కుజముఁ బుర్వుతొలువఁ గూర్మితోడ వృద్ధిఁ
గనక నంతరించు కరణి భ్రాంతి
యనెడుపుర్వు తొలువఁగను వివేకమనెడు
తరువువృద్ధిఁగాక తగనసించు. ౧౧౭

కం॥ మౌనమునేకాంతంబును
మానుగ మగ్నత విరక్తి మదిఁగల్గవలెన్
జ్ఞానమునొందుటకై యివి
గానఁగఁగావలసినట్టి ఘనసాధనముల్. ౧౧౮

కం॥ తెల్లనిదగుకుడ్యముపై
నల్లనిదైనట్టి చుక్క నయముగనరయన్
తెల్లముగాఁగాన్పించును
కుళ్ళడగిన మనసునకునుకూరిమినిల్లై. ౧౧౯

కం॥ కన సంశయ మిసుమంత మ
దినిగల్గినవిమలహృదిని తేటగుమసిగో

డనుచుక్క తెలియనట్లుగఁ
గనిపించదు కలుషమదిని ఘనసంశయమున్ ౧౨౦

కం॥ నీరదముచుట్టుకొనినెడ
తీరుగఁ జందు్రండుచుక్క తీరుగఁదోచున్
క్రూరభ్రమచుట్టుకొనన్
నారయగాఁ దాను దేవుఁ డైననుగానీ. ౧౨౧

కం॥ దేవుండగు తానేమది
జీవుఁడు గాఁదోచుచుండు శీతకరుఁడువు
బ్బేవిడిపోయిన యెడలన్
భావింపగ చందు్రఁడనగ బయలుపడునుగా. ౧౨౨

కం॥ ఈగతినిభ్రమతొలగిన
బాగుగ తాదేవుఁ డనెడిపారున తెలియన్
నాగము విడుటకుఁజల్లని
దాగాలి యవశ్యమిల్లి యధికభ్రమయున్. ౧౨౩

కం॥ విడిపోవుటకై కావలె
నెడిగాఢవిచారణంబు శీఘ్రమె బ్రాంతిన్
విడఁజేయనీవిచారణ
తడయకఁ గావలసినట్టి తగసాధనగున్. ౧౨౪

తే॥ గీ॥ ముగ్గురు జనుల హస్తముల్ మూఁడశద్ధ
మైనసుద్దలు గల్గినవైబోలుచగ
నందులోనొగ జనుడు దాపొందియున్న
శుద్ధమలి నావృతంబను సూటిమదిని. ౧౨౫

కం॥ తెలియం జాలక దానను
కలిగెడు చెడుగాలిచేతఁ గలిగెడుబాధల్

తలయక నొందుచు దుఃఖం
బులలోఁబడి పొర్లుచుండె ముష్కరబుద్ధిన్. ౧౨౬

క॥ రెండవ మానిసి తనచే
నుండిన యాశుద్ధమలిన యునికిగలదిగా
మెండుగఁదనలో నారయు
చుండియు విడలేక బాధ నొందుచునుండెన్. ౧౨౭

క॥ మూడవమనుజుఁడు కరమునఁ
గూడిన యాశుద్ధమలిన కూర్మిగలదిగా
రూఢిగఁ దనలో నారసి
వీడియు వేగంబె తాను వేడుకఁగనియెన్. ౧౨౮

సీ॥ ఇట్లు ప్రపంచంబు హేయంబు దుఃఖంబుఁ
గలిగించునదియుంచుఁ గానలేక
అవివేకులైకొంద రైహికంబులఁజిక్కి
ఘనమైన వేదనల్ గాంచుచుండ
రింకకొందరు జనుల్ సంకటంబుల నోసం
గును నైహికంబని గుర్తునెరగి
యును ప్రపంచమునువీడ ఘనదుఃఖముల నెప్డు
జెందుచుందురు తాము పొందుగాను;
తే॥ గీ॥ మరియు కొందరు యిహదుఃఖకరమటంచు
నెరిగి వెంటనెదానిని సరవితోడ
వీడి పరసౌఖ్యమెప్పుడు రూఢిగాను
గాంచియుందురుధాత్రిలో గరిమతోడ. ౧౨౯

క॥ ధర విషయములం దెప్పుడు
తరుచుగ మెలగుచును మాకుతగులవు యవియున్

విరివిగ కుమ్మరపురుగుల
కరణినియున్నారమందు కపటపు గురువుల్. ౧౩౦

ఆ॥ వె॥ గాని కుమ్మరిక్రిమి క్రమముగానుండుట
యనగ విషయజాల మంటియుంట
గాదు విషయములను గల్పించినను గాని
నంటకుండవలయు నమలమతిని. ౧౩౧

కం॥ విషయంబున యానందము
విషమంబై యుండుగాని వీకను లేదా
విషయంబే దుఃఖము ని
ర్విషయంబున గలదు సుఖము విరివిగనగుటన్. ౧౩౨

ఆ॥ వె॥ వీడవలయు నెపుడు విషయములకుఁ బాటు
వేగిరంబుగాను వేడ్కఁ దాయ
కనుగు నిర్విషయసుఖము నొందుటకుఁ బాటుఁ
బడగవలయు నెపుడు బాగుమీర. ౧౩౩

సీ॥ అచలపదవియన నట్టిదిట్టిదటంచుఁ
జూపఁగాఁ జెప్పఁగా సూటిగాను
వీలులేదిదిరూపు చాలగానామంబు
క్రియయును లేనిదై గెరలుచుండు
మోదంబు ఖేదంబు వాదంబు భేదంబు
రాగంబు ద్వేషంబు త్రైగుణములు
సత్యంబసత్యంబు జననంబుమరణంబు
లను బంధమునుముక్తి యనెడునఖిల;
తే॥ గీ॥ జాలములులేనిదై యుండుఁ బాళిమీర
దీని నిటువంటిదంచును బూనికలరఁ

జెప్పుటకు వినుటకుఁగూడ యొప్పుగాను
ాదు యేరికి జగతియందు. ౧౩౮

భుజంగప్రయాతము.

సుదేహావికారారి సుశ్రీమహాత్మా
సదృక్షమ్ము లేనట్టి చారిత్ర దివ్యా
త్మదాసార్చితా జ్ఞానమందారధీరా
సదానమ్మితిం బ్రోవుసంశీల్యమూర్తీ. ౧౩౯

సుకాంతి.

గు రో మ హా
త్మ ర మ్యా స
చ్ఛ రి త్ర యో
ప రా త్ప రా . ౧౩౬

సురలత

గు ణ ర హి తా స
జ్జ న వి ను తా ధీ
వ న ని ధి యా పా
వ న గు రు దే వా . ౧౩౨

సంపూర్ణము.

శుద్ధాశుద్ధపత్రిక

పేజి	పద్యం	తప్పు.	ఒప్పు.
1	౧	గురో	గురూ
1	౩	కీర్తిచె	కీర్తుల
2	౧౦	రంగయను	రంగయయను
5	౩౧	శాంతాది	శాంత్యాది
6	౩౪	శక్యమేధరన్	నాధ్రువంబుగన్
6	౩౬	శాంతమా	శాంతమే
7	౩౮	మది	మణి
7	౪౧	లేద	లేదు
8	౪౫	మత్తకోకిల	తరళ
8	౪౮	భూషణిఢ్యై	భూషణాఢ్యై
9	౪౮	సద్గురువంచు	గుర్వియటంచు
9	౫౨	మానసు	చిత్తము
10	౫౮	ముసు	మును
10	౫౮	మరిత	దురిత
10	౫౮	వరహితుండు	పరహితుండు
11	౫౯	విరాజతంబు	విరాజితంబు
11	౬౦	ముంషుగ	ముందుగ
11	౬౨	డలివి	దవిలి
11	౬౫	సువర్యలేరికా	సుచర్యలేరికే
13	౭౧	గురువు	గుర్వి
14	౭౪	విన్ననునైన	విన్ననువైన

పేజి	పద్యం	తప్పు.	ఒప్పు.
14	౮౦	యనఘుడీ	యనఘుడే
15	౮౩	మాయమహిమలోన	మాయామహిమలోన
16	౮౫	వెలయ	వెలయు
16	౮౬	బిహాలోపల	బిహామందున
20	౩	బాల్యముఁ	భాగ్యముఁ
23	౨౬	హీయంబగు	హేయంబగు
25	౩౨	తటికున	తటుకున
26	౩౯	గాని	గాన
26	౪౦	సభూషణము	సుభూషణము
27	౪౫	ఘన	గన
27	౪౬	దృంచుఁ	దృంచఁ
29	౫౮	నలి	నవి
29	౬౦	తోఁ్రివ	తులువ
30	౬౫	ఘనము	మాను
30	౬౮	బరుండగనా	బంరుడంగనా
31	౬౮	మాకీ	మాకే
31	౭౧	వలువిధుల	పలువిధుల
31	౭౨	దొలగిన	తొలగని
33	౮౦	సాచవ్యంబొక	సాచివ్యంబొక
34	౮౮	యెడల	నెడల
35	౯౪	జేయ	జేయు
37	౧౦౧	హృదిసే	హృదినే
38	౧౦౬	నొనర్చి	నొనర్చు
38	౧౦౬	జేయ	జేయు

పేజి	పద్యం	తప్పు.	ఒప్పు.
38	౧౦౯	సంగ్రిహించి	సంగ్రిహించ
38	౧౦౯	ముచువు	మురువు
39	౧౧౦	కుజంము	కుజమ్ములు
39	౧౧౨	నుండ	నుండు
40	౧౧౪	దునుకు	దుడుకును
41	౧౨౪	తగ	తగు
41	౧౨౫	మూడశిద్ధ	మూడశుద్ధ
41	౧౨౫	నాగ	నాక
42	౧౨౬	దుఃఖం	దుఃఖం
42	౧౨౭	వీడ	ఐడక
44	౧౩౫	సుదేహా	సుదేవా
44	౧౩౫	సంశీల్య	సౌశీల్య
44	౧౩౬	గురో	గుహా.